మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




రాజన్న సిరిసిల్ల | బుధవారం | 17.06.2026 | సంపుటి : 01 | సంచిక : 162 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | WEDNESDAY | 17.06.2026 | Volume : 01 | Issue : 162 | Pages : 12 | Cost : 2/-



## ఫ్రాన్స్‌లో జీ-7 సదస్సు..
# పీఎం మోడీ హాజరు

**హైదరాబాద్,జూన్ 15 :** ఫ్రాన్స్ వేదికగా 52వ శిఖరాగ్ర జీ7 సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు పీఎం మోడీ సదురు సదస్సుకు హాజరైయ్యారు. ఆ తర్వాత ఎవియాన్-లెస్-బైన్స్ సరస్సు తీర ప్రాంతంలో పలువురు ప్రపంచ నాయకులతో కలిసి ప్రధాని మోడీ ఫొటోలు దిగారు. ప్రధాని మోడీతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, జపాన్ ప్రధానమంత్రి సనాయే టకైచి, యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా వంటి కీలక ప్రపంచ నాయకులు ఉన్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం 13వ సారి ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగా, ప్రధానమంత్రి వరుసగా ఏడో ఈ ప్రపంచ వేదికపై పాల్గొంటున్నారు.

## సన్నరకం వరి విత్తనాలు
# సిద్ధం చేయండి

### - రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి

- సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించండి
- వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినియోగం పెరగాలి
- వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం
- వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ సూచన





**హైదరాబాద్,జూన్ 15 :** ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

మిగతా2లో...



## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
# కట్టుబడి ఉంది

- వాజ్‌పేయ్ పార్కులో స్వచ్ఛభారత్‌లో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

2లో

## చిన్న కాంట్రాక్టర్లకు
# 'ప్రజా ప్రభుత్వం' అండ



**హైదరాబాద్,జూన్ 15 :** రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని

మిగతా2లో...

## బిజెపికి లబ్ధి చేకూర్చేలా
# సర్ ప్రక్రియ

- కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం
- బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు



**సంగారెడ్డి,జూన్ 15 :** కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మిగతా2లో...

## కేసీఆర్ హయాంలో స్కీంలు..
# కాంగ్రెస్‌లో స్కాంలు

- కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు
- రేవంత్ ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను
- కేసులు పెట్టినా భయపడేది లేదన్న హరీష్ రావు



**కరీంనగర్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు

మిగతా2లో...

## హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ
# ఏరియా

- నౌకలు స్వేచ్ఛగా వెళ్లేందుకు అనుమతి
- శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుంది
- ఇరాన్‌పై కుదిరిన ఒప్పందాన్ని త్వరలో వెల్లడిస్తా..
- జి 7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన



**ప్యారిస్,జూన్ 15 :** ఫ్రాన్స్‌లో జీ 7 సదస్సు వేదికగా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. హోర్ముజ్ శాశ్వతంగా టోల్ రహితంగా ఉంటుందని వెల్లడించారు. సమ్మిట్‌ను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగం చేశారు. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుందని.. ఇకపై అది శాశ్వతంగా టోల్ ఫ్రీగా అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. అలాగే ఇరాన్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని.. దీనిపై ప్రత్యేకంగా మీడియా సమావేశం కూడా నిర్వహిస్తానని

మిగతా2లో...

## తెలంగాణ అభివృద్ధిపై మావరి
# పాఠాలు అవసరం లేదు

- తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది
- హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం
- తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు
- అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి



2లో

## అన్నలు లేరని అలుసు
# తీసుకుంటే ఖబర్దార్

- ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
- సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
- బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి



2లో

# సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు.పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి. ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి లబ్ధి చేకూర్చేలా సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు.

దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో స్కీంలు..కాంగ్రెస్‌లో స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కారు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమిషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమిషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంభాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని



ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వడ్లుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని అన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవలం 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందంచినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉంది

**విజయవాడ,జూన్ 15 :**కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఒక రోజు పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయన.. నగరంలోని వాజ్‌పేయీ పార్కులో స్వచ్ఛభారత్‌లో భాగంగా చీపురు పట్టి చెత్త ఊడ్చారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పార్కులో మొక్కలు నాటారు. అనంతరం పార్క్‌కు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించారు. దేశంలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానిగా.. నరేంద్ర మోదీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. 2014కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత క్షీణ దశలో ఉం దని.. మోదీ ప్రధాని అయ్యాక అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా భారత్ రూ పాంతరం చెందిందని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ జరిగిన రెండో దేశం భారత్ అని వివరిం చారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 8 రెట్లు పెరిగాయి. అమరావతి కోసం హడ్కో నుంచీ రూ.11వేల కోట్లు ఇచ్చామన్న జోషి.. అమరావతి కనెక్ట్ చేస్తూ ప్రత్యేక రైల్వే లైన్ కోసం నిధులు సమకూర్చినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర అబివృద్ధి కోసం చంద్రబాబు, పవన్, మాధవ్ కలిసి బాగా పని చేస్తున్నారని ప్రహ్లాద్ జోషి కితాబిచ్చారు. రాజధాని అమరావతికి రోడ్, రైల్వే కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు.అమరావతి అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు.

# హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ ఏరియా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెస్ పరిశీలనకు పంపనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోదని స్పష్టంగా పేర్కొన్నామని వెల్లడించారు. ఇరాన్‌తో చర్చల తొలి దశ విజయవంతంగా పూర్తైందని.. రెండో దశ చర్చలు మరింత వేగంగా పూర్తవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని అధికారిక కార్యక్రమంలో విడుదల చేస్తానని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన శాంతి ఒప్పందం ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి పునఃప్రారంభం ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరటనివ్వనుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాతో ఒప్పందం అనంతరం ఇరాన్‌కు చెందిన చమురు ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు మళ్లీ సముద్ర మార్గంలో ప్రయాణాలు ప్రారంభించాయని వెల్లడించింది. అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనం సడలింపుకు ఇది సంకేతమని పేర్కొంది. ప్రస్తుతం మూడు ఇరానియన్ చమురు ట్యాంకర్లు ఉత్తర హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా.. మరో రెండు నౌకలు అవసరమైన సరుకులు, పశువుల మేతతో దక్షిణ ఇరాన్ నౌకాశ్రయాల వైపు వెళ్తున్నాయని ఇరాన్ మీడియా తెలిపింది. ఏప్రిల్ 13 నుంచి అమల్లో ఉన్న అమెరికా నౌకాదళ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే తాజా ఒప్పందంతో ఆ దిగ్బంధనాన్ని ఎత్తివేసే పక్రియ అమలులోకి వచ్చిందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ద

# తెలంగాణ అభివృద్ధిపై మావరి పాఠాలు అవసరం లేదు

**న్యూఢిల్లీ,జూన్ 15:** తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్



**మంచిర్యాల,జూన్ 15 :** తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

# ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను

- హెచ్చరిక బోర్డులను తొలగిస్తున్న కేటుగాళ్లు
- రాజకీయ అండ చూసుకొని బరితెగింపు









**మంథని నియోజక వర్గం, జూన్ 16, ప్రజావాణి:** సాగు భూముల ధరలు రోజురోజుకు లక్షల్లో పెరుగుతుండడంతో కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారుల అండతో తమ గ్రామాల శివారు ప్రాంతాల్లో దశాబ్దాల కాలం నుంచి ఉంటున్న ప్రభుత్వ భూములను కబ్జా చేసి సాగు భూములుగా మారుస్తున్నారు. తమ కుటుంబ సభ్యుల పేరిట పట్టాలు సృష్టించి లక్షల రూపాయల విలువ చేసే భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రశ్నించిన వారిని రాజకీయ పలుకుబడితో బెదిరింపులకు గురి చేస్తున్నారు. అవసరమైతే వారిపై దాడులకు తెగబడుతున్నారు. మరికొందరు ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల చేతులు తడిపి లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ భూముల స్వాధీనం

ఈ మధ్యకాలంలో ఆక్రమణకు గురైన పెద్దపెల్లి జిల్లాలోని ధర్మారం మండలం బొమ్మ రెడ్డి పల్లి లో 72 ఎకరాలు నరసింగాపూర్ లో 48 ఎకరాలు ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నది. అలాగే మంథని డివిజన్ లోని ముత్తారం మండలంలో కూడా భూముల స్వాధీనం కోసం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

రెండు కోట్ల భూమిపై కబ్జాదారుల కన్ను

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులోని ఆర్ అండ్ బి రహదారిని ఆనుకుని ఉన్న సర్వే నం. 617 లో సుమారు రెండు కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని ఖమ్మం పల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ ముత్తారం తాసీల్ దార్ కు పలుమార్లు వినతి పత్రం అందజేశారు. ఆలస్యంగా స్పందించిన రెవెన్యూ సిబ్బంది అన్యాక్రాంతమైన భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామం నుంచి తాడిచర్లకు వెళ్లే రహదారిపై ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలం వద్ద అధికారులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. హెచ్చరిక బోర్డులు తొలగించిన విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆర్ ఐ తెలిపారు.

ప్లాట్లుగా చేసి అమ్మాలని కబ్జాదారుల పన్నాగం?

అయితే సర్వేనెంబర్ 617 లోని 10 ఎకరాల భూమిని ఒక పథకం ప్రకారం ఆక్రమణ దారులు భూమిని చదును చేశారు. సదరు భూమిని ప్లాట్లుగా మార్చి అమ్మాలని చూస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్యాక్రాంతమవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమణదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఖమ్మం పల్లి ప్రజలు కోరుతున్నారు.

# మంథనిలో మంథని పట్టణ సుందరీకరణ స్థానం ఎక్కడ?

- మొక్కల కోసం లక్షల రూపాయల ఖర్చు వృధా.
- గొర్రింకల సురేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని లో మంథని పట్టణ సుందరీకరణ స్థానం ఎక్కడ అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెల సురేష్ అన్నారు మొక్కలకి నీరు లేదు బొక్కల వాగును శుద్ధి చేస్తారట? మొక్కల కోసం లక్షల రూపాయలు ఖర్చు వృధా చేసిచెక్కులు వచ్చేదాకా మొక్కలు పక్కకా? కలరింగ్ లేని డివైడర్ల మధ్య కరెంటు ఫోల్ల మీద ఉన్న ప్రేమ పచ్చని మొక్కల మీద లేక పాయె. ఇప్పటికైనా మొక్కల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై రోడ్డు కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకొని ఎండిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో నూతన మొక్కల నాటి మంథని సుందరీ కరణకు సహకరించాలని కోరుతున్నానని అన్నారు

## పాత బాన్సువాడ మాల కుల సంఘం అధ్యక్షునికి ఘనంగా సన్మానం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు



ఈరోజు బాన్సువాడ పట్టణంలో పాత బాన్సువాడ మాల కుల సంఘం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైనటువంటి మల్లూరు సాయిలు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాల కుల సంఘం అభివృద్ధికి పాటుపడాలని బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్ నర్సింలు, బాన్స్ వాడ డివిజన్ అధ్యక్షులు దేశాయ్ పేట్ ప్రశాంత్ కుమార్ గార్లు పాత బాన్స్ వాడ మాల కుల సంఘం పెద్దలు చింతల గంగాధర్, బ్రహ్మం బాన్సువాడ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు మాల సంఘ సభ్యులు కృష్ణ మన్నె సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానం వైభవంగా స్వర్ణరథోత్సవం





**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 16 (ప్రజావాణి):** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు (16.06.2026) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవం లో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం. 7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జిల్లెల శ్రీదేవి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు

# పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 16:** పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేసి పరిశుభ్ర పట్టణ నిర్మాణానికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 33వ వార్డును కౌన్సిలర్ గంగుల సంధ్యారాణి సతీష్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన చైర్మన్, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరూ నివసించవద్దని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలను గుర్తించి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసి తొలగింపు చర్యలు చేపడతారని తెలిపారు. కాలనీవాసులు మంచినీటి కొరత సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, ఆర్‌డీవో ట్యాంకు స్థానంలో నూతన ట్యాంకు నిర్మాణ పనులు జరుగుతున్నందున తాత్కాలికంగా నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ అనిల్, వార్డు ఆఫీసర్ వెంకటేష్, ఆర్‌పీ రాజేశ్వరి, వాటర్ లైన్‌మన్ ప్రశాంత్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 16:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అన్ని ప్రభుత్వ శాఖలు దీనిని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో నిర్వహించిన ఆర్టీఐ అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు జే. అరుణశ్రీ, కొప్పుల వెంకటరెడ్డి, డీసీపీ రాంరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును చట్టంలోని సెక్షన్-3 కల్పిస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని చెప్పారు. సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చును ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని ప్రజా సమాచార అధికారులకు సూచించారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం అందించాలని, గడువు దాటితే ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సమాచారం అందకపోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేసే హక్కు దరఖాస్తుదారునికి ఉందని, అవసరమైతే పరిహారం కూడా కోరవచ్చని తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి (PIO), మొదటి అప్పీలేట్ అథారిటీ, రెండో అప్పీలేట్ అథారిటీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ఆర్టీఐ చట్టంలోని వివిధ సెక్షన్లపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి అధికారి అందిన ఆర్టీఐ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని, చట్టం అమలులో ఎల్లప్పుడూ జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. ఆర్టీఐ చట్టం అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అమ్మ మాట- అంగన్వాడీ బాట" కార్యక్రమం



**రాయికల్: జూన్ 16(ప్రజావాణి):** రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం "అమ్మ మాట- అంగన్వాడీ బాట" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనూహ్య మాట్లాడుతూ, "అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల మెదడుపై భారం పడి ఎదుగుదల ఆగిపోతుందని, అంగన్వాడీలో ఆడుతూ, పాడుతూ సరదాగా విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మరుపాక నారాయణ, పంచాయతీ కార్యదర్శి బానవత్ తిరుమల్ నాయక్, అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ, విజయలక్ష్మి, విజయ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**ప్రజావాణి ప్రతినిధి బీర్కుర్ :** బీర్కూరు మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సర్పంచ్ ధర్మతేజ గారు,, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ గారు. వీజూ వీ.వెంకన్న గారు. ఉపసర్పంచ్ పరమేష్ గారు. ఇచ్చార్జ్ ఎవీ శివరాం. యమా రాములు, మేకల విటల్ ఇతర ఉపాధ్యా యయు లు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ ధర్మ తేజ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి సకాలంలో పాఠశాలకు విచ్చేసి విద్యాబోధనలు నేర్చుకొని ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

# నక్షబాట కబ్జాతో రైతులకు ఇబ్బందులు..

- తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- గొల్లూరుగూడలో ప్రజా రహదారి ఆక్రమణపై రైతుల ఆందోళన.

**షాబాద్,// జూన్ 16 ( ప్రజావాణి)**షాబాద్ మండలంలోని గొల్లూరుగూడ గ్రామపంచాయతీ పరిధిలో నక్షబాట ప్రజా రహదారి ఆక్రమణ వ్యవహారం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది. గ్రామానికి చెందిన పామెన కిష్టయ్య ప్రజలు, రైతులు దశాబ్దాలుగా వినియోగిస్తున్న నక్షబాటను ఆక్రమించి కంచె ఏర్పాటు చేశాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో వ్యవసాయ భూములకు వెళ్లే ప్రధాన మార్గం మూసుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ రైతుల కథనం ప్రకారం, ఈ నక్షబాట అనేక మంది రైతుల పొలాలకు వెళ్లే ఏకైక రహదారి. పంటల సాగు, ఎరువులు, విత్తనాల రవాణా, వ్యవసాయ యంత్రాల తరలింపు కోసం ఈ మార్గాన్ని ఎన్నో ఏళ్లుగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇటీవల మార్గం మధ్యలో కంచె ఏర్పాటు చేసి దారిని నిరోధించడంతో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని, ఖర్చులు కూడా పెరుగుతున్నాయని వాపోతున్నారు.ప్రస్తుతం వానాకాల సాగు పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారింది. పొలాలకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు తీసుకెళ్లడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పొలాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని రైతులు చెబుతున్నారు. వర్షాలు కురుస్తున్న సమయంలో దారి సమస్య కారణంగా సాగు పనులు ఆలస్యమవుతున్నాయని, దీనివల్ల దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ విషయమై ఇప్పటికే గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖ, మండల అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు భూ రికార్డులు, ఎఫ్ఎంబీ మ్యాపులు, నక్షా వివరాలను పరిశీలించి ప్రజా రహదారి ఆక్రమణ జరిగిందా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలోని పలువురు రైతులు మాట్లాడుతూ, నక్షబాటలు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తులని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.



ప్రజా రహదారులపై కబ్జాలు పెరుగుతుండటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణలు ఉంటే తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, గ్రామ పెద్దలు, రైతు సంఘాల ప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం ముందుకు వచ్చారు. సంబంధిత అధికారులతో సమావేశమై రైతుల ఇబ్బందులను వివరించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరనున్నట్లు తెలిపారు. అవసరమైతే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్తామని పేర్కొన్నారు.గ్రామంలోని మహిళలు సైతం ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వెళ్లే దారి మూసుకుపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, మహిళా రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లేదా ఇతర వాహనాలు వెళ్లే అవకాశం కూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ, నక్షబాటలు







ప్రభుత్వ రికార్డుల్లో ప్రజా మార్గాలుగా నమోదై ఉంటే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమించడానికి వీల్లేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.వర్షాకాల సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో నక్షబాట సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ప్రజా రహదారుల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని, గ్రామాల్లో జరుగుతున్న ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు."రైతుల రాకపోకలకు అడ్డంకిగా మారిన నక్షబాట కబ్జాపై అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు, రైతులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు."

# ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR AND DPC, MGNREGS-TG, DRDA SIDDIPET DISTRICT.
Present: Smt. K. Hymavathi., I.A.S.,
Proc. No. DRDA/DCC/PR Works/2026-13 Dt.[illegible].06.2026.

Sub: DRDA Siddipet – MGNREGS – Construction of CC Roads and Drain in Manakondur Assembly Constituency of Siddipet District for the year 2026-27 – Administrative Sanction under MGNREGS grants – Orders – Issued – Reg.

Ref: 1) MGNREGS Act, 2005 (Central Act No.42 of 2005)
2) Go.Rt.No 761 PR&RD (Progs-II) Dept, Dt: 08.12.2017
3) Proposals received from the different Gram Panchayaths in the District.

ORDER:

Works pertaining to the F.Y. 2026-27 under MGNREGS have been identified and Gram Sabha Resolutions have been passed duly recommending the works.

Also the works have been incorporated in the Mandal Plans by the Programme Officer and in turn, recommended to the DPC for according sanction.

The following proposals submitted for (04) No. of works towards Construction of CC Roads and Drain in SC/ ST Colony's with an Estimation Cost of Rs.20 Lakhs (Rupees Twenty lakhs Only) in Manakondur Assembly Constituency of Siddipet District under MGNREGS Grants for the F.Y. 2026-27 and requested for administrative sanctions. The detailed particulars are shown below.

Abstract

| Sl. No | Category of the Work | No of Works | Amount in Rs. Lakhs |
|---|---|---|---|
| [illegible] | [illegible] | [illegible] | [illegible] |

GP wise and Works wise details

| Sl.No. | NAME OF THE MANDAL | NAME OF THE VILLAGE | NAME OF THE WORK | Est.Cost (IN LAKHS) |
|---|---|---|---|---|
| 1 | Bejjanki | Gugilla | Construction of Internal CC Road/ CC Drain in Gugilla (V) SC/ ST Locality | 5.00 |
| 2 | Bejjanki | Kallepalli | Construction of Internal CC Road/ CC Drain in Kallepalli (V) SC/ ST Locality | 5.00 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | Total | 20.00 |

As per guidelines of the MGNREGA, an administrative sanction is here by accorded for a total estimated amount of Rs.20 Lakhs (Rupees Twenty lakhs Only) from MGNREGS for execution Construction of CC Roads and Drains in Manakondur Assembly Constituency of Siddipet District under MGNREGS Funds (as shown above) for the year 2026-27 to maintaining the wage: material ratio as per NREGS Act.

**బెజ్జంకి, జూన్ 16(ప్రజావాణి)ద:**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల, రాంసాగర్, కళ్లేపల్లి,దాచారం గ్రామాల్లో ఎస్సీ,ఎస్టీ కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.20 లక్షలు కేటాయించినట్లు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు.ఈ నిధులతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టి ఎస్సీ,ఎస్టీ కాలనీల మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నట్లు వెల్లడించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం,రవాణా సౌకర్యాలుమెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# ఘనంగా స్వర్గీయ పోల్నేని రవీందర్ రావు వర్ధంతి వేడుకలు

- పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు





**జమ్మికుంట జూన్ 16 (ప్రజావాణి)** జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షులుగా 1997 సంవత్సరంలో కొనసాగుతున్నస్వర్గీయ పోల్నేని రవీందర్ రావు వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారుఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ ఆకుల రాజేందర్ జీడి మల్లేష్ టంగుటూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ప్రజా మద్దతు కూడగట్టేందుకు ఎల్ కే అద్వానీ చేపట్టిన రథయాత్ర పర్యటనను జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో విజయవంతం చేసిన రవిందర్ రావు ని టార్గెట్ చేసిన నక్సలైట్లు బిజెపి కి రాజీనామా చేయాలని హెచ్చరించారు రాజీనామా చేయని యెడల చంపుతామని బెదిరించినా భయపడని రవిందర్ రావు ప్రజా ఉద్యమాలు చేపట్టి బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్న రవీందర్ రావు ని టార్గెట్ చేసిన సంఘవిద్రోహ శక్తులు 1997 జూన్ 15వ తేది అర్ధరాత్రి అడ్డగించిన నరహంతక నక్సలైట్లు విపరీతంగా కొట్టి హత్య చేశారని రవీందర్ రావుని భౌతికంగా దూరం చేశారుకానీ తన ఆశయాలను దూరం చేయలేదని తెలిపారు, జమ్మికుంట గడ్డ నుంచి రవిందర్ రావు తో పాటు సమ్మిరెడ్డి దేశంకోసం బలిదానం అయ్యారని, ఎందరో త్యాగాలతో నేడు పార్టీ కేంద్రంలో మేజారిటి రాష్ట్రాల్లో అధికారంలో ఉందని రవీందర్ రావు త్యాగాలను స్మరించుకుంటూ పట్టణ బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళు లుఅర్పించారుఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ జిల్లా పట్టణ పధాదికారులతో పాటు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# సామాజిక ఉద్యమ నేత, డీ ప్రేమానందంకు గౌరవ డాక్టరేట్

**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్:16:**తెలంగాణ సరస్వతీ పరిషత్ హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ స్ఫూర్తి అకాడమీ వారు నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన డి ప్రేమానందం సుమారుగా గత మూడు దశాబ్దాలుగా 30 సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా సామాజిక సేవ ప్రజా సంక్షేమం విద్యార్థుల హక్కులు, గ్రామీణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, విద్యుత్ సమస్యపై ,మంచినీటి సమస్య పై ,పేదరిక నిర్మూలన కోసం ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషిచేసిన సామాజిక సేవకులు డీ , ప్రేమానందం కు అరుదైన గౌరవం దక్కింది. ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసినారు. వారు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ఇచ్చి సన్మానించారు. గోపులారం గ్రామానికి చెందిన ,డి శాంతమ్మ రత్నయ్య లకు తృతీయ సంతానంగా జన్మించినాడు. చిన్ననాటి నుంచే విద్యార్థి దశ నుంచి సమాజ సేవ పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. వారి తండ్రిగారైన స్వర్గీయ రత్నయ్య మల్లేపల్లి, చర్ల గోపులారం పంచాయతీ సభ్యులుగా సుమారు 50 సంవత్సరాలు పనిచేశారు. వారి కుమారుడు డీ ప్రేమానందం సామాన్య ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గౌత బుద్ధుడు, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మాన్య కాన్సిరాం, ల ఆశయాల కు అనుగుణంగా వారి సిద్ధాంతాలను అనుసరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహించారు, అంబేద్కర్ యువజన సంఘం లో పనిచేశారు. అంబేద్కర్ రైతు మిత్ర సంఘం, బాబు జగ్జీవన్ రామ్ ప్రజా సంఘం, ఎస్ సి ఆర్ పి ఎస్ సొసైటీ, ఎం ఆర్ పి ఎస్, వివిధ ప్రజా సంఘాల్లో పని చేశారు. సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ గా, పనిచేశారు. 1990లో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం ఆశయాలకు కట్టుబడి బహుజన్ సమాజ్ పార్టీలో పని చేశారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు వారి సిద్ధాంతాలకు ఆశయాలకు సిద్ధాంతాలు నచ్చి తెలుగుదేశం పార్టీలో సుమారుగా 25 సంవత్సరాలు పని చేశారు. తదనంతరం కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు తెలంగాణ సాధనకై ఉద్యమం చేపట్టిన తర్వాత తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తూ బి.ఆర్.ఎస్ లో పనిచేశారు. వివిధ ప్రజా సంఘాలలో రాజకీయ పార్టీలలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మారుమూల గ్రామాల్లో ఆర్టీసీ రవాణా సౌకర్యం లేని గ్రామాలకు ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించడం కోసం



అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. సదాశివపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పనిచేసిన సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల ద్వారా సుమారుగా 10,లక్షల ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేయించుటకు అధికారుల ద్వారా నిధులు మంజూరు చేయించారు. కొండాపూర్ నుంచి తీర్దు లింక్ రోడ్డు, మల్కాపూర్ నుంచి వీరభద్రుని పల్లెకు పర్మిషన్ లింక్ రోడ్డు, గోపులారం నుంచి పొలాల వద్దకు పర్మిషన్ రోడ్డు, మల్లెపల్లి నుంచి పొలాల వద్దకు ఫార్మేషన్ రోడ్డు, మల్లేపల్లి నుంచి గోపులారం తెర్పోల్ వయా హరదాస్పూర్ కొండాపూర్ మ్యూజియం వరకు దాంబర్ బీటీ రోడ్ నిర్మించడానికి 45 లక్షలు, మార్కెట్ కమిటీ ద్వారా నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం చేయించడం జరిగింది. గోపులారం గ్రామంలో శ్రమదానంలో భాగంగా ముళ్ళ చెట్లను తొలగించడం, మురికి కాల్వల లో క్రిమిసంహారక మందు పిచికారి చేయడం, మొక్కలు నాటడం, అంటే సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు దాతలతో మాట్లాడి అన్నదానం చేయించడం, పండ్లు పంపిణీ చేయించడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి డాక్టర్లతో మాట్లాడి వైద్య సేవలు అందించడం జరిగింది. ఎదుటివారి సమస్యలు తమ సమస్యలుగా భావించి మానవత్వం చాటుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ డైరెక్టర్ గా పని చేసిన సమయంలో ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కృషిచేసినారు. తెలంగాణ ఉద్యమంలో కూడా కీలకపాత్ర పోషించి ధర్నాలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ చురుకుగా పాల్గొన్నారు. రాష్ట్రం సాధించేవరకు ఉద్యమంలో పాల్గొన్నారు. నేటికీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను ప్రజా ప్రతినిధులను కలుస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు.కులమత వర్గ భేదాలకు అతీతంగా అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు పోరాటం




చేయడం ఆయన ప్రత్యేకత. ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మరియు వారి ఫౌండేషన్ సభ్యులు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో లయన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గూడూరు చిన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ షేక్ కుసానా బేగం, డాక్టర్ భీమా గారి యాదగిరి గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి,డాక్టర్ సరిత, డాక్టర్ గోవర్ధన్, మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు, డాక్టర్ నజీర్ ఖాన్ ఎడిటర్ నేటి సామాన్యుడు తెలుగు దినపత్రిక,తదితర ప్రముఖులు పాల్గొని సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగిన ప్రజా సమస్యల పరిష్కా రమే జీవిత లక్ష్యంగా పనిచేస్తున్న అన్ని ప్రేమానందం కు లభించినఈ డాక్టరేట్ సంగారెడ్డి జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. నీ ప్రేమ ఆనందం డాక్టరేట్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ప్రజా సమస్యలపై ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పని చేయడం జరిగింది అన్నారు. నేను చేసిన సేవను గుర్తించి నాకు డాక్టరేట్ అవార్డు మెమొంటో శాలువాతో సత్కరించినందుకు డాక్టర్ ఆకుల రమేష్ కి, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ బృందానికి వారు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన. ఇక మునుముందు కూడా రెట్టింపు బాధ్యతతో ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుట కోసం కృషి చేస్తానన్నారు

# అగ్రహారం జోడ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన ఈవోగా అనిల్ కుమార్....!

- ఆంజనేయ స్వామి దర్శనం అనంతరం అనిల్ కుమార్ ఆలయ ఈవోగా బాధ్యతలు.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ అర్బన్ మండలం // జూలై -16 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారిగా నాగుల అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రేడ్ – 1 ఈవో స్థాయి అధికారి అయిన అనిల్ కుమార్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు విధుల్లో చేరారు.ఆలయ సంప్రదాయం ప్రకారం పూజారుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు చేపట్టారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని నూతన ఈవో అనిల్ కుమార్ తెలిపారు.భక్త బృందం, స్థానికులు పూలమాలలు వేసి ఆలయ ఈవో అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభోత్సవ గాయత్రి యజ్ఞం

- చదువుతోపాటు విజ్ఞాన అందించే సంస్థ లు శిశు మందిరాలు
- చిన్నారులకు స్వాగతం పలికిన ఆచార్యులు కమిటీ సభ్యులు







**జమ్మికుంట జూన్ 16 (ప్రజావాణి)** విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా జమ్మికుంట పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా చిన్నారిలను ఆహ్వానిస్తూ గాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారుచిన్నారి విద్యార్థి విద్యార్థులకు ఆచార్యులు కమిటీ సభ్యులు పూలతో స్వాగతం పలుకుతూ వేద పండితులచే నిర్వహించిన యజ్ఞం పిల్లలతో నిర్వహించారుఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం పెద్దలు బూర్ల దక్షిణామూర్తి పాక సత్యనారాయణ శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేళ్ల రాజమౌళిసమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్ దాసరి రవీందర్ బుర్ర శివయ్య బాదం రమేష్ ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్య ఆచార్యులు విద్య అభిమానులు పాల్గొన్నారు

# డిఎంహెచ్వో కు శాలువతో సన్మానం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి శంకర్

**ప్రజావాణి శాయంపేట :**తల్లి దివ్య సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి శంకర్ హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ క్రమంలో శాయంపేట మండల తల్లి దివ్యంగుల సేవా సమితి మండల అధ్యక్షుడు ఎర్ర తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బోజేర్వు బడిలో సామూహిక అక్షరాభ్యాసం

● ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



**చెన్నారావుపేట జూన్ 16 ప్రజావాణి** మండల కేంద్రంలోని బోజేర్వు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఒకటో తరగతిలో చేరిన నలుగురు విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, అన్ని మౌలిక వసతులు ఉన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. సరస్వతి మాత చిత్రపటానికి పూజల అనంతరం విద్యార్థులకు అక్షర స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, విజయేందర్ రావు, శ్వేతాశ్రీ, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జల్లి కాలనీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**చెన్నారావుపేట జూన్ 16 ప్రజావాణి** బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని జల్లి కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) మానుపాటి పాపమ్మ హాజరై అక్షరాభ్యాసాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యావేత్తలు, యువకుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును భారీగా పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాచారి, ఉపాధ్యాయులు మాధురి, సరోజ, సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ..

● ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో పలాస మండలంలో స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రథాలను పలాస శాసన సభ్యులు గౌతు శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందుతుందని తెలిపారు.స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ రథాల ద్వారా గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న సర్పంచ్ దంపతులు.. వృద్ధురాలికి సొంత ఇంటి కానుక





**చెన్నారావుపేట జూన్ 16 ప్రజావాణి** నిరుపేద వృద్ధురాలి సొంత ఇంటి కలను నిజం చేస్తూ చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత-కృష్ణ చైతన్య రెడ్డి దంపతులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన గండికోట ఎల్లమ్మకు ఇల్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం, తాజాగా వారు ఇంటి నిర్మాణ పనులకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి త్వరలోనే ఆమెకు గృహప్రవేశం చేయించనున్నారు. కాగా, నిరుపేదలకు అండగా నిలుస్తూ సర్పంచ్ దంపతులు తమ సొంత ఖర్చులతో గ్రామంలో నిర్మిస్తున్న నాలుగో ఇల్లు ఇది కావడం విశేషం. వారి సేవా గుణంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# గరిడేపల్లి మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు తెలియజేయునది ఏమనగా

● తేది:17-06-2026 (బుధవారం) రోజున మధ్యాహ్నం 2 గంటలకు హుజూర్నగర్ శ్రీ లక్ష్మి పంక్షన్ హాల్లో



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 16**హుజూర్ నగర్ నియోజకవర్గ BRS పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహ రెడ్డి అధ్యక్షతన జరుగును,, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి RS ప్రవీణ్ కుమార్ గారు, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి హాజరవుతారు కావున ఇట్టి సమావేశానికి గరిడేపల్లి మండల బూత్ లెవల్ ఏజెంట్ - BLAలు తప్పకుండా హాజరు కావాలి, వారితో పాటు ప్రజా ప్రతినిధులు, BRS పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, హాజరుకావాలని మనవి. కడియం వెంకట్ రెడ్డి -స్వప్న గార్లు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హుజుర్ నగర్ &EX ఎంపీటీసీ గరిడేపల్లి

# జమ్మికుంటలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ కార్యక్రమం

- ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్
- మున్సిపల్ కార్యాలయంలో సర్వే కరపత్రాలను అందించారు
- మున్సిపల్ చైర్మన్ ములుగురి ప్రశాంత్ కుమార్.దిలీప్
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి





**జమ్మికుంట జూన్ 16 (ప్రజావాణి)**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా జమ్మికుంటలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగురి ప్రశాంత్ కుమార్.దిలీప్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే జమ్మికుంటలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరుసభ్యులు వారి విద్యా అర్హతల గురించిచదువు మానేసినఉన్నత చదువులువృత్తి విద్య కోర్సులుఉద్యోగంస్వయం ఉపాధివివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారోఎన్ని గంటలు పని చేశారోఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు ఆన్లైన్ ఆర్డర్స్ ప్లాట్ఫారం వర్కర్స్ గిగ్గు వర్కర్స్ జొమాటో స్విగ్గి రాపిడో ఓలా ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లోపనిచేసేటువంటి వ్యక్తులయొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బత్తుల లక్ష్మయ్య మున్సిపల్ మేనేజర్ జి .రాజిరెడ్డి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ కుమారస్వామి మున్సిపల్ బిల్ కలెక్టర్ మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బందిఆర్పీ లు శ్రీదేవిసరిత మున్సిపల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

# పీర్జాదిగూడ పరిధిలోని..ప్రభుత్వ బడులకు బీఆర్ఎస్ అండ

- ఆరుగురు విద్యావాలింటీర్లకు వేతనం
- కిచెన్ షెడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు చేయూత
- మాజీ కార్పోరేటర్లు, నాయకులతో కలిసి..
- స్కూల్స్ సందర్శించిన మాజీ మేయర్ జక్క
- బీఆర్ఎస్ నాయకుల ఔదార్యంపై ప్రజల హర్షం











**మేడిపల్లి జూన్ 16( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలోని ప్రభుత్వ పాఠశాలలకు బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు అండగా నిలిచారు. ఆరుగురు విద్యావాలంటీర్ల నియామకం చేసి, వారికి ప్రతి నెల వేతనం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అలాగే మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా కిచెన్ షెడ్డుతో పాటు పీర్జాదిగూడ, పర్వతాపూర్ స్కూల్స్‌లలో కిచెన్ షెడ్ల మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పుఃన ప్రారంభమైన నేపథ్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మేడిపల్లి,పీర్జాదిగూడ హైస్కూల్స్‌ను, పర్వాతాపూర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మూడు పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో అడ్మిషన్లు వస్తున్నప్పటికీ సాంక్షన్ పోస్టులు లేని కారణంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం జరగడం లేదని ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు మాజీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మూడు స్కూల్స్‌లలోను ఆరుగురు విద్యావాలంటీర్ల నియామకం చేసి,వారికి ప్రతినెల వేతనం మాజీ కార్పోరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.మేడిపల్లి, పీర్జాదిగూడ,పర్వతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మాణం, మరమ్మత్తులతో పాటు ఆరుగురు విద్యా వాలంటీర్ల నియామకం,వేతనం బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మధుకర్,యాసారం శ్రీనివాస్,మునికుంట్ల కిరణ్ గౌడ్ స్వచ్ఛందంగా స్వీకరించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఔదార్యంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సకల వసతులు కల్పించాలనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంకల్పం ఆదర్శనీయమని ఆయా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,యూత్ అధ్యక్షుడు ప్రభు,మైనారిటీ అధ్యక్షుడు జిలాని పాషా, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు,కోనేటి వెంకట్,బుల్లెట్ శంకర్, అశోక్,మల్లం వెంకటేష్ గౌడ్, పాశం నరేందర్ రెడ్డి,సతీష్, అమర్ పటేల్,రాజు శెట్టి, కోల శ్రీనివాస్,వరికల శ్రీనివాస్,కిరణ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,అక్షిత్, తిరుమలేష్,రమేష్, శివరాజ్,సుభాన్,సురేష్,

# వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి...!

● వైరా ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు.అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తిరుమలగిరిలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, లోక్ అదాలత్‌పై విస్తృత అవగాహన సదస్సు..

**రేగొండ మండల రిపోర్టర్ (ప్రజావాణి):-** జయశంకర్ భూపాలపల్లి జిల్లా?రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు లోక్ అదాలత్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేగొండ ఎస్సై సుధాకర్ , అడిషనల్ ఎస్సై హేమ గోరి కొత్త పల్లి ఎస్సై తిలక్ నాథ్ రెడ్డి గోవిందా రాజ్ హాజరై ప్రజలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత - కుటుంబాల బాధ్యత: ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల (ఆక్సిడెంట్ల) నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని ఎస్సై సుధాకర్ తెలిపారు.మైనర్ డ్రైవింగ్ వద్దు వయసు నిండని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు ఈ విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు.?కుటుంబాలకు కోలుకోలేని నష్టం: ఒకరు చేసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదం జరిగితే, ఆ తర్వాత ఆ కుటుంబాలు పడే ఇబ్బందులు, ఆర్థిక మరియు మానసిక నష్టాల వర్ణనాతీతమని.. ప్రమాదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సైబర్ నేరాలపై అప్రమత్తత:?గ్రామీణ ప్రాంత ప్రజలే లక్ష్యంగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అలసత్వంగా



ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు. ఇటీవల తిరుమలగిరిలో జరిగిన ఒక సైబర్ నేర సంఘటనను ఎస్సై సుధాకర్ ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. మోసగాళ్లు ఎంత చాకచక్యంగా డబ్బులు దోచుకుంటున్నారో వివరిస్తూ.. గుర్తుతెలియని లింకులు నొక్కవద్దని, ఓటీపీలు (OTP) ఎవరికీ చెప్పవద్దని స్పష్టం చేశారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి:కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి 'లోక్ అదాలత్' ఒక మంచి అవకాశమని అధికారులు తెలిపారు. వివిధ



కేసుల్లో ఉన్నవారు ఇరువర్గాల అంగీకారంతో రాజీ (కాంప్రమైజ్) పడాలని, లేనిపక్షంలో కోర్టు నిబంధనల ప్రకారం ఫైన్ (జరిమానా) కట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

పాల్గొన్న ప్రముఖులు:ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై హేమ గోవిందా రాజ్ , తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ , ఉపసర్పంచ్ ఆకుతోట తిరుపతి , గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గార్లు మహిళల గౌరవాన్ని కాపాడే చట్టాన్ని తీసుకు రావాలి..

- కేంద్రము, రాష్ట్ర ము లో అధికారములో ఉన్న మహిళలకు న్యాయము జరగడం లేదు.
- రాష్ట్ర హోం మంత్రి అనిత పై వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే శిరీష
- మహిళపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మరోసారి ప్రతి పక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై నిప్పులు చెరిగారు.సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన శిక్షలు పడాల్సిందే.. ఎమ్మెల్యే గౌతు శిరిష మహిళా నేతలను టార్గెట్ చేయడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎమ్మెల్యే గౌతు శిరీష విన్నపం..వైకాపా నాయకుల వ్యాఖ్యల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడిన గౌతు శిరీష.సోషల్ మీడియా వేదికగా మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదు అంటూ ఎమ్మెల్యే శిరీష హెచ్చరించారు.అమర్నాథ్ చేసి వ్యాఖ్యలు వెంటనే వెనుకకి తీసుకోవాలివెంటనే క్షమాపన చెప్పాలి ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు గౌరవాన్ని కాపాడే చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాను రాష్ట్ర లో ఉన్న ప్రతీ ఒక్క మహిళ అమర్ నాథ్ చేసి వ్యాఖ్యలు ఖండించాలి.

# అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో సీఏ ల్యాండ్స్ ముటేషన్స్, ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల వివాదాలు, ఆర్వోఎఫార్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు.జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆర్వోఎఫార్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008, 2021-22 లలో పంపిణీ చేసిన ఆర్వోఎఫర్



లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ లు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 16** సోమవారం రోజు భువనగిరి పట్టణ పరిధిలోని హుస్నేనాబాద్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించి జరిగిన అడ్మిషన్ల వివరాలను కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎన్ని కొత్త అడ్మిషన్లు వచ్చాయని , విద్యార్థినుల హాజరు శాతం ఎలా ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. రిపేర్ పనులు నెమ్మదిగా సాగుతున్న విషయంపై ఆరా తీసిన కలెక్టర్ , ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని మౌలిక సదు పాయాలను అందుబాటు లో ఉంచాలనిసూచించారు. పాఠశాల స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ , అక్కడ నిల్వ ఉంచిన బియ్యం , పప్పు కూర గాయల నాణ్యతను పరిశీలించారు.



విద్యార్థిను లకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వంట నూనె ప్యాకెట్లపై ఉన్న గడువు తేదీలను పరిశీలించి , కాలపరిమితి ముగిసిన వస్తువులు వినియోగించరాదని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్ , ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ,



చెత్తాచెదారం పేరుకుపోకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం , భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వాతా వరణాన్ని కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' పథకానికి కౌకొండ గ్రామం నుండి ఏడుగురు విద్యార్థులు ఎంపిక















**తేదీ: 16 జూన్, 2026ప్రదేశం: కౌకొండ**నడికూడ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవైలబుల్ స్కూల్" (Best Available School) పథకానికి కౌకొండ గ్రామం నుండి రికార్డు స్థాయిలో ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో లక్కీ డ్రా (డ్రా ఆఫ్ లాట్స్) పద్ధతిలో నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో కౌకొండ గ్రామానికి చెందిన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని ప్రముఖ ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల ల్లో ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను కల్పించనుంది.ఎంపికైన విద్యార్థుల వివరాలు:కౌకొండ గ్రామం నుండి వివిధ తరగతులకు ఎంపికైన విద్యార్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:మేకల అయాన్, చుక్క దేవాంషు, చుక్క అఖిరా, పసుల శ్రీహన్, పసుల శ్రీనిక, చుక్క వరుణ్, పురేళ్ల అయాన్, సాయి తేజ,గ్రామంలో హర్షాతిరేకాలు:ఒకే గ్రామం నుండి ఇంత మంది విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి ఎంపిక కావడంపై కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెలా శ్రీలత భాస్కర్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు."పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుంది. మా గ్రామం నుండి ఏడుగురు పిల్లలు ఎంపిక కావడం చాలా గర్వకారణం. వీరంతా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి.గ్రామ సర్పంచ్ / ముఖ్య నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉచితంగా నాణ్యమైన చదువు చెప్పించే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎంపికైన విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





**చెన్నారావుపేట జూన్ 16 ప్రజావాణి** ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని పాపయ్యపేట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కొండా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ బోధనతో పాటు ఖాన్ అకాడమీ వంటి సంస్థల సహకారంతో అధునాతన ఏఐ టెక్నాలజీ ద్వారా పాఠ్యాంశాలను బోధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్, ఉపాధ్యాయులు వెంకటరమణ, హరి, మధుబాబు, షాహిద్, సీఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న సమ్మె

- యూనియన్ అధ్యక్షుడు కల్లేపల్లి రవి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 16:**మార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె అందరి సహకారంతో విజయవంతంగా కొనసాగుతోందని యూనియన్ అధ్యక్షుడు కల్లేపల్లి రవి తెలిపారు.మంగళవారం యూనియన్ కార్యాలయంలో నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన సమ్మె 20వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. సమ్మె ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.సమ్మె కాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరిస్తున్న మేస్త్రీలు, ఇంటి యజమానులు, బిల్డర్లు మరియు కార్మిక సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సహకారం, ఐక్యతా భావంతో మిగిలిన రోజుల్లో కూడా అందరూ సమ్మెకు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లేపల్లి మోహన్, తిరుమల్, గడ్డం మధు, రవీందర్ రావు, పప్పు, రాజేష్, లోకేష్, రమేష్, శ్రీనివాస్, సదయ్య, రవీందర్, శ్రీశైలం, మనీష్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

**చెన్నారావుపేట జూన్ 16 ప్రజావాణి** మద్యానికి బానిసైన మండలంలోని శంకరం తండాకు చెందిన బానోతు స్వామి(30) గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. స్వామి మద్యం తాగుతుండటంతో భార్య సోనియా మద్యం తాగడం మానేయమని ఎంత నచ్చజెప్పినప్పటికీ మద్యం సేవించడం మానలేకపోయాడు. మద్యం మానలేక స్వామి జూన్ 14 ఆదివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్ద గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూన్ 15 సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు కావ్యశ్రీ(5) ఉన్నారు. మృతుడి తండ్రి బానోత్ నంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

- ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు: ముదిరాజ్ సంఘం నాయకులు



**గుమ్మడిదల,జూన్ 16(ప్రజావాణి)**:గుమ్మడిదలలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ నెల 19న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుతూ, సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు గోవర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కుంటి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం ఐక్యతకు, సామాజిక అభివృద్ధికి ఈ నూతన భవనం దోహదపడుతుందని తెలిపారు. ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముదిరాజ్ సంఘ సభ్యులు, యువత, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉషన్న రాజు ముదిరాజ్, మసిరెడ్డిపల్లి ఆంజనేయులు ముదిరాజ్, నల్తూరి సాయి ముదిరాజ్, కుంటి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# "విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ



**ఆర్మూర్ టౌన్, జూన్ 16 (ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని కొటార్మూర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బడిబాట" కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన విద్యా సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి, ఉన్నత లక్ష్యాలను సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, వారికి మెరుగైన భవిష్యత్తును అందించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్స్ (బి ఏల్ ఏ ) లకు అవగాహన - శిక్షణ







**మన సమగ్ర ప్రజావాణి జూన్ 16 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్స్ బి ఎల్ ఏ లకు అవగాహన సదస్సులో సంగారెడ్డిలో జరిగినటువంటి కార్యక్రమం లో ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ఓటర్లను చేర్చడం, డూప్లికేట్ లేదా అర్హతలేని పేర్లను తొలగించడం. ఓటర్ జాబితా లో తప్పులను సరి చేయడం కోసం చేపట్టే కార్య క్రమం పై అవగాహన పై పలు విలువైన సూచనలు చేశారు. సర్ పై ప్రతి ఒక్క కార్యకర్త అవగా హన తెచ్చుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి ) పఠాన్ చెరువు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చేపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బడిబాట కార్యక్రమం





**ఆర్మూర్ టౌన్, జూన్ 16 (ప్రజావాణి):** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సారంగి శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సారంగి శాంతికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారం వంటి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్జి టు ఓసిపి త్రి పిట్ సెక్రటరీగా బీస రాంప్రసాద్

- కార్మిక సంఘం సీఐటీయూ.



**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 16**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ త్రి పిట్ కమిటీ ఆధ్వర్యంలో పిట్ పరిధి నూతన సెక్రటరీగా బీస రాంప్రసాద్ ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిఐటియు పిట్ కమిటీ నాయకులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సెక్రటరీకి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం,నూతన సెక్రటరీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సెక్రటరీ బీస రాంప్రసాద్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఓసీపీ త్రి ఫిట్ నాయకత్వానికి,కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల న్యాయమైన వేతనాలు,ఉద్యోగ భద్రత, సంక్షేమ సమస్యల సాధన కోసం నిరంతరం పోరాడుతామని,కార్మిక హక్కుల పరిరక్షణకు, సంఘటిత ఉద్యమాల బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సంఘం మరింత బలోపేతం అవుతుందని,ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... నూతన బాధ్యతలు చేపట్టిన బీస రాంప్రసాద్ సమర్థవంతమైన నాయకత్వంలో ఓసిపి త్రి పరిధిలో సిఐటియు సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ,వారి పక్షాన నిలబడటంలో రాంప్రసాద్ ముందుంటారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. పిట్ కమిటీ సభ్యుల మద్దతు అదేవిధంగా సిఐటియు బ్రాంచ్ కమిటీ,పిట్ కమిటీ ప్రతినిధులు,సభ్యులు మాట్లాడుతూ... నూతన సెక్రటరీ నాయకత్వంలో కార్మిక సంక్షేమ ధ్యేయంగా కమిటీలన్నీ ఏకతాటిపై నడుస్తాయని,ఓసిపి త్రి పరిధిలోని కార్మికులకు పూర్తి అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఓసిపి త్రి పిట్ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన...

- తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 16** యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఐఏఎస్ మంగళవారం రోజు పరిశీలించారు. ముందుగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం లోని రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న హరిత హోటల్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఆమె పరిశీలించారు. సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రసిద్ధ సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై , ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు,పర్యాటక ఆకర్షణ గా మరింత అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. తదుపరి బస్వాపూర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి పరిశీలించారు. ప్రకృతి అందాలను వినియో గించుకుని పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలను రూపొందించా లని ఆమె సూచించారు. అలాగే భువనగిరి కోట వద్ద ప్రతిష్టాత్మ కంగా ఏర్పాటు చేస్తున్న రోప్‌వే ప్రాజెక్టు పనులను పరిశీలించి, పనుల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రాజెక్టును నాణ్యత ప్రమాణాలతో , నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్ , ఆర్కియాలజీ డైరెక్టర్ అర్జున్ రావు , స్థానిక ప్రజా ప్రతినిధులు , సంబంధిత తహసీల్దార్లు , జిల్లా యువజన క్రీడల అధికారి , జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జ్ అధికారి చిలు కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్ శిక్షణ శిబిరం

- ప్రతి అర్హత కలిగిన ఓటు పరిరక్షణే లక్ష్యం : కాటా శ్రీనివాస్ గౌడ్







**పటాన్‌చెరు, జూన్ 16 (ప్రజావాణి)** :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. పటాన్‌చెరులోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కోఆర్డినేటర్ ప్రీతమ్, అసెంబ్లీ కోఆర్డినేటర్ దయాకర్, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రీతమ్, దయాకర్‌లు బీఎల్‌ఏలకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, విధివిధానాలు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావడంతో పాటు, వారి వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కార్ ఆసుపత్రులకు వైద్యము కోసము వచ్చే రోగులకు అందించే సర్కార్ బోజన కాంట్రాక్టర్ వైజాగ్ నుంచి చక్రం తిప్పినట్టు ఉంది...?

- శ్రీకాకుళం నుంచి ఇచ్చాపురం వరకు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యము కోసము వచ్చే రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడం లేదు..
- సర్కార్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేరిన రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు..
- నిబంధనలు పాటించకుండా రోగులకు అందించే ఆహారము పై అనుమానాలు ఉన్నాయి.
- విశాఖ లో ఉంటూ కాంట్రాక్టర్ నుంచి రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు .











**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము పేద మధ్యతరగతి ప్రజలు కోసము ఏర్పాటు చేసిన సర్కార్ ఆసుపత్రుల్లో అన్ని విధాలుగా మెడికల్ సౌకర్యాలు ఇస్తున్నారు. ముఖ్యంగా రోగులు ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేరిన వారికి అలాగే వారితో ఉండే వారికి ఉచిత బోజనముం అందుండేందుకు వీలుగా సర్కార్ రోగులకు భోజనము అందించే చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం రిమ్స్, టెక్కలి, నరసన్నపేట అలాగే కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు.. ఇందుకు నిబంధనలు ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరిన రోగులకు వేగంగా కోలుకోవడానికి అవసరమైన పౌష్టికాహారం (డైట్) ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడుతుంది. సాధారణ రోగులతో పాటు, వైద్యుల సూచన మేరకు డయాబెటిస్, గుండెజబ్బులు లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక ఆహారం అందుబాటులో ఉంటుంది. సాధారణ రోగులకు ప్రతిరోజూ అందించే ప్రామాణిక మెనూ వివరాలు:ఉదయం (ఉదయం 8:00 - 9:00):అల్పాహారం: ఇడ్లీ లేదా ఉప్మా / పొంగల్ (సాంబార్, చట్నీతో)బ్రెడ్ లేదా గుడ్డు (ఉడకబెట్టినది): ప్రతిరోజూ ఉదయం 2 స్లైసుల బ్రెడ్, లేదా ఒక ఉడకబెట్టిన గుడ్డు, లేదా అరటిపండు పాలు: 150-200 మి.లీ వేడి పాలు (చక్కెరతో) మధ్యాహ్నం (మధ్యాహ్నం 12:30 - 1:30):అన్నం: నాణ్యమైన బియ్యంతో వండిన వేడి అన్నం

పప్పు: కందిపప్పు లేదా సాంబార్

కూర: ఏదైనా ఆకుకూర లేదా కాయగూరలతో చేసిన కూర

పెరుగు: 100 గ్రాముల పెరుగు లేదా మజ్జిగ

సాయంత్రం (సాయంత్రం 4:30 - 5:00):

టీ / బిస్కెట్లు: హెర్బల్ టీ / పాలు మరియు 2-4 అన్-స్వీటెడ్ లేదా మిల్క్ బిస్కెట్లు

రాత్రి (రాత్రి 7:30 - 8:30):

అన్నం: వేడి అన్నం (మధ్యాహ్నం లాగే)

పప్పు: కందిపప్పు లేదా రసం

కూర: కాయగూరల కూర

ప్రత్యేక సూచనలు (Special Diets):మధుమేహ రోగులు: చక్కెర లేని ఆహారం, బ్రౌన్ బ్రెడ్ మరియు ఓట్స్.చిన్నపిల్లలు: పాలు, బ్రెడ్, ఉడికించిన గుడ్లు మరియు పండ్ల రసాలు.

ద్రవ ఆహారం (Liquid Diet): ఆపరేషన్ అయిన రోగులకు లేదా నమలలేని వారికి సూప్, పండ్ల రసాలు, మరియు గంజి. ప్రతి ఆసుపత్రిలో ఆహార పంపిణీ చేయాల్సి ఉండగా దీనికి విరుద్ధంగా ఇక్కడ ఫుడ్ కాంట్రాక్టర్ ఉన్నాడని ఆరోపణలు ఉన్నాయి.. జిల్లా అధికులు జోక్యం చేసుకొని అసలు నిజాలు వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## కూటమి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై భారీగా చేరికలు: ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పొట్లవాయిగూడెం, కరకగూడెం గ్రామాల్లో వైఎస్ఆర్సిపి, సిపిఎం నుండి 57 కుటుంబాలు టిడిపిలో చేరిక.కూనవరం మండలంలో టిడిపి దిమ్మెను ఆవిష్కరించిన ఎమ్మెల్యే. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, మండలం జూన్ 16:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూటమి ప్రభుత్వ విధి విధానాలు, ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని గౌరవ రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ శ్రీమతి మిర్యాల శిరీష దేవి పేర్కొన్నారు.మంగళవారం కూనవరం మండలం పొట్లవాయిగూడెం, కరకగూడెం పంచాయతీలలో పర్యటించిన ఎమ్మెల్యే గారి సమక్షంలో వైఎస్ఆర్సిపి మరియు సిపిఎం పార్టీలకు చెందిన 57 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కరక గూడెం మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు, అరవ చంద్రశేఖర్, దన్నూరి మున్నేశ్వరావు, మడకం లక్ష్మి నారాయణల ఆధ్వర్యంలో పొట్లవాయిగూడెం నుండి 15 కుటుంబాలు, గోమ్ముఅయ్యవారి గూడెం నుండి 2 కుటుంబాలు, కరకగూడెం నుండి 40 కుటుంబాల నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొట్లవాయిగూడెం గ్రామస్తులు నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ దిమ్మెను గౌరవ ఎమ్మెల్యే గారు అగరవత్తులు వెలిగించి అధికారికంగా ఆవిష్కరించారు. జెండా ఎగరవేయడం జరిగింది అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ/ సమావేశంలో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన పలు స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. "కూనవరం మండలంలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా.. స్థానిక మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షుల ద్వారా నా దృష్టికి తీసుకురావాలి. పరిష్కారం కాని ఏ పనైనా సరే నేరుగా నాకు తెలియజేస్తే, వాటిని వెంటనే పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని ఎమ్మెల్యే శిరీష దేవి గారు ప్రజలకు




భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే గారు టేకుబాక గ్రామంలో పర్యటించి, అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన హామీ ఇచ్చారు.పాల్గొన్న ముఖ్య నాయకులు: కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా, క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, కో-క్లస్టర్ ఎస్.కె. రసూల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కార్యదర్శి చింతం రమేష్, మండల ట్రెజరర్ సోమక.సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ దాసరి నాగేశ్వరరావు, బుడుగుల రవి . సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్,కొక్కిరేణి ఆదినారాయణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, తెలుగు యువత నాయకులు వెల్లకి వెంకన్న, చింతల సాయి, సీనియర్ నాయకులు పరిటాల వెంకన్న, రమేష్, వెంకటాయపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు సోడే రవి కిషోర్, బూత్ కన్వీనర్ మడకం వెంకటరత్నం, మడకం రవి, సింహాద్రి శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షు



లు శ్రీనివాస్, దన్నూరి కరక సాంబ, ప్రధాన కార్యదర్శి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పినబోయిన నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ కు వినతిపత్రం**

**తొర్రూరుజూన్ 16 (ప్రజావాణి)** స్థానిక మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మంగళవారం వినతి పత్రం అందజేశారు.మున్సిపాలిటీలోని కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనెలు డ్రెస్సులు వెంటనే అందించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులకు గత ఆరు నెలలుగా కార్మికులకు అందాల్సిన సబ్బులు,కొబ్బరినూనెలను వెంటనే అందించాలని అన్నారు.గత సంవత్సర కాలంగా బట్టలు కార్మికులకు ఇవ్వలేదని వాటిని వెంటనే ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. పిఎఫ్,ఈఎస్ఐ



బకాయి లేకుండా ప్రతినెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.జీవో నెంబర్ 60 ని సవరించి కార్మికులకు కనీస వేతనం అందించాలని ప్రస్తుతం దేశంలో ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే వేతనాలు మాత్రం పెరగకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలు ఇతర వినియోగ వస్తువుల ధరలు భారీగా పెరిగాయని అన్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలని ఆయన అన్నారు. స్పందించిన కమిషనర్ గారు ఉన్నత అధికారులు,పాలకమండలితో మాట్లాడి వీలైనంత తొందరలో ఈ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ తొర్రూర్ మున్సిపల్ అధ్యక్షుడు మంగళపల్లి గురుకుల యాకయ్య, ఉపాధ్యక్షులు మాచర్ల మురళి, టియుసిఐ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు ఎండి షరీఫ్, మహేష్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యతోనే బంగారు భవిష్యత్

- **తొర్రూర్ మండల ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య**

**తొర్రూర్ జూన్ 16 (ప్రజావాణి)** ప్రభుత్వ బడిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించబడుతుందని తొర్రూరు మండల ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మంగళవారం హరిపిరాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం తొర్రూర్ రూరల్ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలనుండి మొదలై గద్దల కాలనీ, తలారికాలనీ మీదుగా ఊరంతా తిరిగి గ్రామపంచాయతీ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య హాజరై ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరడం వలన వారికి కలిగే ప్రయోజనాలను, వివరించి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను



కోరడం జరిగింది. ఎంపీపీ ఎస్ హరిపిరాలలో నూతనంగా ప్రీ ప్రైమరీ మొదలైందని ఇందులో నర్సరీ నుండి ఎల్కేజీ, యూకేజీ వరకు విద్యార్థులను చేర్పించాలని అదేవిధంగా ప్రీ ప్రైమరీ కి ఒక ఇన్స్ట్రక్టర్ మరియు ఒక ఆయా శాంక్షన్ అయ్యారని తెలిపారు, సర్పంచ్ సిహెచ్ స్వాతి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విలువలతో కూడిన నాణ్యమైన విద్యను సుశిక్షితులైన ఉపాధ్యాయులు బోధిస్తారని కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరడం జరిగింది. జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బీవీ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి వెనకబడిన విద్యార్థుల కోసం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుంటామని విద్యార్థుల యొక్క సర్వతో ముకాభివృద్ధికి తోడ్పడుదామని మన పాఠశాల విద్యార్థి పదవ తరగతిలో టాప్ వచ్చాడని తెలిపారు. ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ దుర్గయ్య మాట్లాడుతూ మా పాఠశాలలో ఈ సంవత్సరం నర్సరీ, ఎల్కేజీ యూకేజీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని చేర్పించినట్లయితే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని కావున మా పాఠశాలలో చేర్పించాలని కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగ సిహెచ్ స్వాతి రాజు ఉప సర్పంచ్ వెంకన్న, సుధాకరాచారి, జి. శ్రీనివాస్, వార్డు సభ్యులు రెండు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాంపల్లి గుట్టపై ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం...!

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -16 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామిరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎల్ రమాదేవి ఆదేశాల మేరకు సానిటేషన్ సిబ్బంది ఆలయ ప్రాంగణం, ప్రధాన మార్గాలు, మెట్లు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను శుభ్రపరిచారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెత్తాచెదారాన్ని తొలగించి, పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసిన అధికారులు, ఆలయ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆలయ



పర్యవేక్షకులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. భక్తులకు స్వచ్ఛమైన ఆధ్యాత్మిక వాతావరణం అందించేందుకు ఇలాంటి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.



## పాఠశాల బస్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- **జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.**



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్16:** విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్కూల్ బస్సుల నిర్వహణ,డ్రైవర్ల అర్హతలు, వాహనాల ఫిట్‌నెస్ విషయంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు,సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,సూచించారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం స్కూల్ బస్సులకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్,ఇన్సూరెన్స్,పర్మిట్‌లతో పాటు బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సదుపాయాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు.వాహనాలు నడిపే డ్రైవర్లు తగిన అనుభవం,లైసెన్స్ కలిగి ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు కూడా బస్సుల పరిస్థితిని,డ్రైవర్ల ప్రవర్తనను గమనిస్తూ,ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని,నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలు,డ్రైవర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పట్టించుకోని మంథని మున్సిపల్ కమిషనర్.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతని చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న కాంపౌండ్ కు కట్టిన ఫ్లెక్సీ ల గురించి గతంలో చాలాసార్లు కమిషనర్ కు అవి తీసేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ అడ్డమైన ఫ్లెక్సీలు కడుతూ చనిపోయిన వారి పై ప్లీలు కడుతూ అంబేద్కర్ పరువు తీస్తున్నారు అంబేద్కర్ విగ్రహానికి కొద్దిదూరంలో నాయకుల ఫ్లెక్సీలు ఉన్నాయి కానీ వాటికి మాత్రం ఎలాంటిగా పెప్సీలు కట్టడం లేదు దీనికి ముఖ్య కారణం మంథని మున్సిపల్ కమిషనర్ ఎందుకంటే అంబేద్కర్ కేవలం ఒక దళితుడు కాబట్టి పట్టించుకోవడం లేదు ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ జేజేలు పలుకుతుంటే మంతని లో మాత్రం అంబేద్కర్ ను అవమానపరుస్తున్నారు . ఎప్పుడైతే అంబేద్కర్ విగ్రహానికి ముందు పెప్సీలు కట్టవద్దని ఫిర్యాదు చేశామో అప్పుడే పట్టించుకుంటే ఈరోజు కట్టేవారు కాదేమో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో భాగంగా ఈరోజు మంథని మున్సిపల్ కమిషనర్ అందలమెక్కి అంబేద్కర్ను పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం బాధాకరం

## లైన్‌మెన్ నిర్లక్ష్యంతో యువకుడి మృతి



**ధర్మపురి నియోజకవర్గం, ధర్మారం, జూన్ 16(ప్రజావాణి):** లైన్‌మెన్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ షాక్‌కు గురై ఒక యువకుడు మృతి చెందిన విషాద సంఘటన ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన కట్ల అశోక్ (34) అనే యువకుడిని, నిన్నటి సోమవారం మధ్యాహ్నం సుమారు 1 గంట ప్రాంతంలో పెద్దపల్లికి చెందిన మేడారం గ్రామ లైన్‌మెన్ సోంపి ఆనందరావు ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వైర్ వేయాల్సిందిగా కోరాడు. లైన్‌మెన్ మాట నమ్మి అశోక్ ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కి ఫ్యూజ్ వైర్ వేస్తున్నాడు. అయితే, లైన్‌మెన్ ఆనందరావు కనీస జాగ్రత్తలు తీసుకోకుండా, ట్రాన్స్‌ఫార్మర్ యొక్క ఏబి స్విచ్‌ను ఆఫ్ చేయకపోవడంతో ప్రమాదం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ పై ఉన్న అశోక్‌కు ఒక్కసారిగా భారీ విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు అశోక్‌ను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున అశోక్ మరణించాడు. లైన్‌మెన్ ఆనందరావు యొక్క తీవ్ర నిర్లక్ష్యం వల్లే తన భర్త చనిపోయాడని మృతుడి భార్య కట్ల స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

## ప్రైవేటు స్కూళ్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి..

- **నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు చేపట్టాలి...**

**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 16 ( ప్రజావాణి)** శ్రీశైలం మండలం, సుండిపెంట గ్రామంలోని ప్రైవేట్ స్కూల్లలో అధిక ఫీజుల వసూలు చేస్తున్నారని, ఫీజులపై నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని, తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ స్కూల్ ఇస్తారాజ్యంగా మారిందని, గత



ఏడాది కంటే 20 శాతం ఫీజుల పెంపు, స్టేషనరీ పేరుతో ఒక్కొక్క విద్యార్థినుంచి వేల రూపాయలు ప్రైవేట్ స్కూల్స్ వసూలు చేస్తున్నారని, అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఇదే పరిస్థితని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు పుస్తకాలు, స్కూల్ యూనిఫారమ్ అమ్మకాలు, ప్రభుత్వం ఫీజులు నిర్ణయించి, అమలు చేయాలని, వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న మేనేజ్మెంట్ మీద అధికారులు ఎటువంటి శాఖ పరంగా చర్యలు తీసుకోవడం లేదని, ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజులు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు ,ప్రజా సంఘాలు కూడా కోరుతున్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ.



**నస్రుల్లాబాద్ జూన్ 16 (ప్రజావాణి )** నసురుల్లాబాద్ మండల పరిధిలో సంగం గ్రామంలో మంగళవారం రోజున ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ప్రధానోపాధ్యాయులు చందర్, మాజీ ఎంపీపీ పాల్ ద విట్టల్ పంపిణీ చేశారు. మంగళవారము ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశం పెట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల్దవిటల్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి ఎంపీయూపీఎస్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం.... విద్యారంభానికి శ్రీకారం.

**ప్రాజావాణి, జూన్ 16, కౌటాల:** కన్నెపల్లి మండలం లోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులతో బియ్యంపై అక్షరాలు దిద్దించి విద్యారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర్లె పార్వతి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రభుత్వ పాఠశాలలేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి తల్లిదండ్రులు తమ



పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఉత్సాహంగా అక్షరాభ్యాసం చేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పెద్దూరి అనూష, ఉపాధ్యాయులు కృష్ణ, అవినాష్, క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి తొడుపునూరి సాయి కృష్ణ, వార్డు సభ్యులు తిరుమలేష్, వీఓ లెండుగురే మనీషా, యువ నాయకులు మోర్లె పాండురంగ్, మోర్లె రాజు, మందడే విజయ్, మోర్లె నాగేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బుధవారం, జూన్ 17, 2026
ప్రజావాణి తెలుగు దైలీ



# కన్నెపల్లిలో డ్రై డే నిర్వహణ.. సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



**ప్రజావాణి, జూన్ 16, కౌటాల:** మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలోని వీధులు, కాలనీలు పరిశీలించి నిల్వ నీటి వనరులను గుర్తించి తొలగించే చర్యలు చేపట్టారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉపయోగం లేని పాత్రలు, టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వస్తువుల్లో నీరు చేరకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో నిల్వ నీటి కారణంగా దోమలు విస్తరించి డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి, గ్రామ కార్యదర్శి తొడుపునూరి సాయికృష్ణ, వార్డు సభ్యుడు చెన్నూరి తిరుమలేష్, ఏఎన్ఎం పెంటుబాయి, యువ నాయకులు మోర్లె పాండురంగ్, మోర్లె రాజు, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని డ్రై డే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 16( ప్రజావాణి )**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (16.06.2026) శ్రీ మారుతి ఆర్ట్స్ అకాడమీ, మహబూబ్‌నగర్ వారిచే పేరిణి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ పేరిణి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో తాండవ గణపతి, భో...శంభో, శివ శివ శంకరా, హర హర శంభో, నమోనమో నటరాజ, దేవికైవారం తదితర గీతాలకు నివేదిత, అభిజ్ఞ, శివాని, నక్షత్ర, సుచరిత, శ్రావణి, అక్షయ్య, రూప, దివ్య, ఐశ్వర్య, ధరణి, చందన, నాగరాజు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్



**రాయికల్;జూన్ 16 (ప్రజావాణి)** క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డెర కాలనీ(శివాజీనగర్) గ్రామంలో డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎక్స్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు...సుమారు 60 మందికి పరీక్షలు చేశారు..ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఉపసర్పంచ్ బోదాసు రాజేష్,ఏఎంవో సత్యనారాయణ, పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, మురళీధర్, శ్రీనివాస్,డిపిపియం హరీష్,ఎస్టీస్ ఇమ్రాన్, రేడియోగ్రాఫెర్స్ వికాస్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

# అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించిన సర్పంచ్



**మంత్రి నియోజక వర్గం, జూన్ 16, ప్రజావాణి:**మంథని మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ లో మంగళవారం అంగన్వాడి చిన్నారులకు గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లకు పిల్లలను పంపించి బాల్యాన్ని రూపుదిద్దుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని దీనిని వినియోగించుకో కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, వార్డు సభ్యులు, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్‌లు పంపిణీ



**రాయికల్, జూన్ 16 (ప్రజావాణి):** రాయికల్ మున్సిపల్ 8వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం "అమ్మ మాట -అంగన్వాడి బాట" కార్యక్రమం నిర్వహించారు. 5వ వార్డ్ కౌన్సిలర్ కునారపు మానస ప్రీస్కూల్ చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "2.5 నుండి 5 ఏళ్ల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని,ఇక్కడ ఆటపాటలతో పాటు విద్య, ఆరోగ్యం,భోజన సదుపాయాలు ఉచితంగా అందుతాయని అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల భారం,మానసిక ఒత్తిడి ఉండదు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలంటే ప్రతి తల్లి అంగన్వాడీని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, టీచర్లు మిట్టపల్లి పద్మ, ఉప్పుల రమాదేవి, దీకొండ ఉమాదేవి, ఆయాలు సుభద్ర, స్వరూప, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 50వేల కోట్లతో పరిగి ప్రగతి పథంలో దూసుకెళ్తోంది..

- జాబ్ మేళా ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్16:**పరిగి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాబ్ మేళాను ప్రారంభించిన ఆయన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్కస్,మ్ఎస్ న్ వంటి ప్రముఖ కంపెనీల సౌజన్యంతో ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ అందించి,అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టిన సంస్థల ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .రూ.50 వేల కోట్ల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్,నేషనల్ హైవే,రైల్వే లైన్ వంటి భారీ ప్రాజెక్టులు అమలులోకి వస్తున్నాయని చెప్పారు. జాఫర్‌పల్లి సమీపంలో 140 ఎకరాల విస్తీర్ణంలో ఎకో అర్బన్ పార్క్ పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా రూ.6 వేల కోట్లతో రేడియల్ రోడ్డు,రూ.3 వేల కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.587 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తయితే పరిగి నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెంది,పారిశ్రామిక,ఆర్థిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు,సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు,నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో చెత్తపై కఠిన చర్యలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే బారి జరిమానా

- స్వచ్ఛమైన పరిసరాల కోసం ప్రజల సహకారం అవసరం డిప్యూటీ కమిషనర్ : ప్రదీప్ కుమార

**అమీన్‌పూర్, జూన్ 16 (ప్రజావాణి) :**పరిశుభ్రమైన అమీన్‌పూర్ స్వచ్ఛత కోసం ప్రజలు భాగస్వాములు కావాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, కాలువల పక్కన వేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇంటింటికీ చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, కొందరు నిర్లక్ష్యంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "పరిశుభ్రమైన



అమీన్‌పూర్ నిర్మాణం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు తన పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల సహకారంతోనే చెత్త రహిత అమీన్‌పూర్ లక్ష్యాన్ని సాధించగలం" అని తెలిపారు. ఇళ్ల నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాలువల్లో వ్యర్థాలను పడేయడం వంటి చర్యలు ప్రజారోగ్యానికి హానికరమని పేర్కొన్నారు. అలాగే, నిబంధనలను ఉల్లంఘించి రోడ్లు, ఖాళీ స్థలాలు, కాలువల వద్ద చెత్త వేస్తున్న వారిపై రూ.1,000 నుంచి రూ.10,000 వరకు జరిమానాలు విధించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ఈ చర్యలను స్వాగతిస్తూ, పరిశుభ్రమైన కాలనీలు, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు. "స్వచ్ఛమైన అమీన్‌పూర్ -- ఆరోగ్యకరమైన అమీన్‌పూర్" లక్ష్య సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ విద్య బలోపేతం, ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి.
- ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి: రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్.
- విద్యను వ్యాపారంగా మారనివ్వొద్దు
- విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ఆందోళన.
- ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై కఠిన చట్టం అవసరం.
- విద్యా హక్కు చట్టం అమలుతోనే ప్రభుత్వ విద్యకు భరోసా.





**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్‌లో విద్యారంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.... విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల కొరతతో పాటు రెగ్యులర్ డి ఈ ఓ , ఏం ఈ ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని సమావేశం అభిప్రాయపడింది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని ఆరోపిస్తూ, ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి ఆందోళనకరమని, రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఉన్నత విద్య అవకాశాలను విస్తరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అన్ని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఉమ్మడి కార్యాచరణతో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్, పీడీఎస్‌యూ, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్, జీహెచ్ఎం మోతీలాల్, ఎస్టీయూ



సదానందం, లక్ష్మణ్, టీపీటీఎఫ్ భూపాల్ రెడ్డి, తిరుపతి, ఎస్సీ ఎస్టీ యూఎస్ అజయ్ కుమార్, టీటీఎఫ్ హజ్ నాయక్, పీడీఎస్‌యూ రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీహారిక, జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల ఆదిత్య, విద్యార్థి సంఘాల నాయకులు రాజు, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కొందుర్గు ఉప సర్పంచ్ల కమిటీ అధ్యక్షుడిగా చక్కని మహేష్ యాదవ్ ఎన్నిక

- కొందుర్గు ఉప సర్పంచ్ల కమిటీ ఏర్పాటు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 16:**కొందుర్గు మండల ఉప సర్పంచ్ల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసి, అధ్యక్షుడిగా చిన్నఎల్కిచర్ల గ్రామానికి చెందిన చక్కని మహేష్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఫరూక్‌నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఫోరం సభ్యులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా చిప్ప చంద్రశేఖర్ (కొందుర్గు), ఉపాధ్యక్షులుగా మంగన్నగారి దామోదర్ రెడ్డి, డి. రాము (తంగళ్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా కుంటోల నరేష్ (భైరంపల్లి), కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రమేష్ నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నాగులపల్లి వెంకటేష్ గౌడ్ (లక్ష్మీదేవిపల్లి), బడికల మహేష్ (ఆగిరాల), కోశాధికారిగా మహమ్మద్ అలీమ్ (ఉత్తరాస్పల్లె), ప్రధాన సలహాదారులుగా గండేటి రాజనర్సింహారెడ్డి (విశ్వనాథపూర్), రవిచంద్ర రెడ్డి (లాలాపేట్)లను ఎంపిక చేశారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సంఘం నాయకులు అభినందించారు. ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు..

# ప్రభుత్వ పాఠశాలలను మూసివేయొద్దు

- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని హెచ్చరిక.
- విద్యను దూరం చేసే ప్రయత్నాలను విద్యార్థి సమాజం సహించదు




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** పాఠశాలలను మూసివేసే ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల లో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ,.....రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల మూసివేతలు, విలీనాల ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే ఎలాంటి నిర్ణయాన్నైనా విద్యార్థి సమాజం సహించబోదని హెచ్చరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు హయాంలో ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యత లభించిందని, పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల మూసివేతలు, విలీనాల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు.ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో పాఠశాలలను మూసివేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మూసివేతల వల్ల వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావంతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ ముందుంటుందని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు మట్టె శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, బల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, శశి తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి శ్రీ భద్రకాళీ వీరభద్రస్వామి ఆలయ ఈఓగా రామ బ్రహ్మచారి బాధ్యతల స్వీకారం



**గుమ్మడిదల, జూన్ 16 (ప్రజావాణి):** బొంతపల్లి శ్రీ భద్రకాళీ వీరభద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా (ఈఓ) రామ బ్రహ్మచారి మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

## 8వ వార్డులో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

- ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం
- చిన్నారులకు విద్యా శుభారంభం



**షాద్‌నగర్ ప్రజావాణి జూన్ 16 :** పట్టణంలోని 8వ వార్డుకు చెందిన ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బి.ఎస్. సుధీర్, ప్రధానోపాధ్యాయురాలు వి. రజిత ఆధ్వర్యంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ దేవమ్మ, మాధవ చారి, వనజ, ధనలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. చిన్నారుల భవిష్యత్తు విద్యా ప్రస్థానానికి నాంది పలికిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది..

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి...

- ప్రతి పౌరుడికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది.
- ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్టీఐ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి.




**పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 16**సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని,ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ,పెద్దపల్లిలో జిల్లా అధికారులకు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్,దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ,కొప్పుల వెంకటరెడ్డి,డిసిపి రాంరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు.ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును సెక్షన్‌ 3 కల్పిస్తుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని తెలిపారు. సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చు ఎంత అనేది ప్రజా సమాచార అధికారులు ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు.చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.30 రోజుల్లో సమాచారం అందకపోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సమాచారం ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తుదారునికి నష్టం సంభవిస్తే పరిహారం కోరే అవకాశం కూడా చట్టంలో ఉందని వివరించారు.ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి,మొదటి అప్పీలేట్ అథారిటీ, రెండో అప్పీలేట్ అథారిటీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 2లో నిర్వచనాలు,సెక్షన్ 3లో సమాచార హక్కు,సెక్షన్ 4లో స్వచ్ఛంద సమాచార ప్రకటన, సెక్షన్-5లో పీఐఓల నియామకం,సెక్షన్-6లో దరఖాస్తు విధానం,సెక్షన్ 7లో సమాచారాన్ని అందించే విధానం,సెక్షన్ 8లో మినహాయింపు సమాచారం, సెక్షన్ 9లో కాపీరైట్ పరిరక్షణ, సెక్షన్ 10లో సమాచార విభజన, సెక్షన్ 11లో మూడో పక్ష సమాచారం,సెక్షన్ 18లో ఫిర్యాదుల విచారణ, సెక్షన్ 19లో అప్పీలు,సెక్షన్ 20లో జరిమానాలు,సెక్షన్ 22లో చట్టానికి ప్రాధాన్యం,సెక్షన్ 24లో మినహాయింపు పొందిన సంస్థలు,సెక్షన్ 25లో వార్షిక నివేదిక, సెక్షన్26లో అవగాహన కార్యక్రమాలు, సెక్షన్ 27,28లలో నియమాల రూపకల్పన వంటి అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి అధికారి ఆర్టీఐ చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని,అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని,శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని,సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని ప్రధాన సమాచార కమిషనర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.ఆర్టీఐ చట్టం అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అధికారులు చట్టంపై మరింత అవగాహన పెంపొందించుకుని, దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య,సురేష్ జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు,మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 ఫైనాన్స్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శేషాద్రి



**నడికూడ,జూన్ 16(ప్రజా వాణి ):** మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ రోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శేషాద్రి మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గ (వార్డు ) సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికై 6 నెలలు గడుస్తుంది రాబోయే 4సంవత్సరాల 6 నెలల సమయంలో మీరు ఏ విధంగా ఉండాలి గ్రామ పంచాయతీలలో ఎన్ని రకాల నిధులు ఉంటాయి అని ఏ విధంగా ఖర్చు చేయాలి మీ యొక్క విధులు,బాధ్యతలు ఖచ్చితంగా తెలుసుకోవాలి అని అన్నారు.మీ యొక్క గ్రామాలను ఆదర్శ గ్రామాలు (గ్రామ పంచాయతీ) లుగా తీర్చిదిద్దుటకు పాటుపడాలని తెలియజేయడం జరిగింది 15త్ ఫైనాన్స్ నిధులతో పాటు16త్ ఫైనాన్స్ నిధులు కూడా రాబోతున్నాయి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని గ్రామాల వార్డు సభ్యులు హాజరు కావాలని మీ గ్రామ అభివృద్ధి కి దోహద పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ ,ఎంపీవో మార్గవి రెడ్డి, ట్రైనర్స్ లావుడ్య సాంబశివరావు, వలుస తిరుపతి,వేల్పుల సంతోష్,సాయబోయిన కిరణ్,వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ చేపల చెరువుల కూల్చివేత...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,







**పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 16:**జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ చేపల చెరువులను అధికారులు కూల్చివేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కూల్చివేతల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 22 అక్రమ చేపల చెరువులను తొలగించడం జరిగింది. ఇందులో ముర్మూర్ గ్రామంలో 17, సోమన్‌పల్లి గ్రామంలో 2, పొట్యాల గ్రామంలో 2, ఎల్లంపల్లి గ్రామంలో 1 చొప్పున అక్రమ చెరువులను గుర్తించి తొలగించామని,ఈ చర్య ద్వారా గత 6 సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కూల్చివేత ప్రక్రియలో నీటిపారుదల,రెవెన్యూ, పోలీస్,పంచాయతీ రాజ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## భారీగా పెరుగుతున్న జీవనశైలి వ్యాధులు.. బీమా తప్పనిసరి అంటున్న నిపుణులు..

దేశంలో జీవనశైలి సంబంధిత వ్యాధులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6) వెల్లడించింది. ముఖ్యంగా పెద్దల్లో ఊబకాయం, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతున్నట్లు సర్వే గుర్తించింది. ఈ పరిస్థితి భవిష్యత్తులో మధుమేహం, గుండెజబ్బులు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధుల వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచే అవకాశముందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సర్వే ప్రకారం 15 సంవత్సరాలు పైబడిన మహిళల్లో 17.8 శాతం మందికి, పురుషుల్లో 20.9 శాతం మందికి అధిక రక్తంలో చక్కెర స్థాయిలు నమోదయ్యాయి. అదే సమయంలో అనేక రాష్ట్రాల్లో అధిక బరువు, ఊబకాయం సమస్యలు కూడా పెరుగుతున్నట్లు గుర్తించారు. జీవనశైలి వ్యాధులు ఇక వృద్ధులకు మాత్రమే పరిమితం కాకుండా యువతలోనూ వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.కుటుంబాలపై ఆర్థిక భారం..శారీరక శ్రమ తగ్గడం, ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, సరిపడా నిద్ర లేకపోవడం వంటి కారణాలు ఈ సమస్యలకు ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నారు. ఫలితంగా చిన్న వయస్సులోనే మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతోందని వారు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధుల పెరుగుదలతోపాటు వాటి చికిత్స ఖర్చులు కూడా కుటుంబాలపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. సాధారణ వ్యాధులతో పోలిస్తే మధుమేహం, గుండెజబ్బులు, మూత్రపిండాల సమస్యలు వంటి వ్యాధులకు జీవితాంతం వైద్య పర్యవేక్షణ, పరీక్షలు, మందులు అవసరం అవుతాయి. కొన్ని సందర్భాల్లో ఆసుపత్రి చికిత్స కూడా అవసరమవుతుంది. దీంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉంటుంది.పెరిగిన బీమా ప్రాధాన్యం..ఈ నేపథ్యంలో ఆరోగ్య బీమా ప్రాధాన్యం మరింత పెరిగిందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్య బీమా కేవలం ఆసుపత్రి ఖర్చులకు మాత్రమే పరిమితం కాకుండా, నివారణ ఆరోగ్య పరీక్షలు, వెల్‌నెస్ కార్యక్రమాలు, టెలీ కన్సల్టేషన్లు, వ్యాధి నిర్వహణ సేవలు వంటి అనేక సదుపాయాలను కూడా అందిస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా అనేక వ్యాధులను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో తగిన ఆరోగ్య బీమా ఉంటే చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు.తరచూ సమీక్ష అవసరం..ఊబకాయం, మధుమేహం, రక్తపోటు లేదా కుటుంబంలో దీర్ఘకాలిక వ్యాధుల చరిత్ర ఉన్నవారు తమ ఆరోగ్య బీమా పాలసీలను తరచూ సమీక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బీమా మొత్తం, ముందుగా ఉన్న వ్యాధుల కవరేజీ, వెయిటింగ్ పీరియడ్, నగదు రహిత చికిత్స సదుపాయాలు, నివారణ ఆరోగ్య ప్రయోజనాలు వంటి అంశాలను పరిశీలించి సరైన పాలసీని ఎంపిక చేసుకోవడం అవసరమని చెబుతున్నారు.

దేశంలో జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన అలవాట్లు ఎంత ముఖ్యమో, ఆర్థిక రక్షణ కోసం ఆరోగ్య బీమా కూడా అంతే అవసరమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నివారణ చర్యలు మొదటి రక్షణ కవచం అయితే, ఆరోగ్య బీమా రెండో రక్షణ కవచంగా మారుతోందని వారు అభిప్రాయపడుతున్నారు.

# లవంగాల నీళ్లను తాగితే అసలు ఏమేం ప్రయోజనాలు కలుగుతాయి.. ప్రచారంలో ఉన్న దాంట్లో వాస్తవమెంత..?

ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో లవంగాల నీరు (క్లోవ్ వాటర్) ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ముఖ్యంగా జీర్ణవ్యవస్థ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుందని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపులో మంట, గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్య సమస్యలకు ఇది సహజ పరిష్కారమని పలువురు చెబుతున్నారు. అయితే ఈ వాదనలకు శాస్త్రీయ ఆధారాలు ఎంతవరకు ఉన్నాయనే విషయంపై నిపుణులు వివరణ ఇస్తున్నారు. లవంగాల్లో శరీరానికి ఉపయోగపడే అనేక జీవసంబంధ క్రియాశీల పదార్థాలు ఉంటాయి. ముఖ్యంగా యూజెనాల్ అనే సమ్మేళనం లవంగాల్లో ప్రధానంగా ఉంటుంది. ఈ పదార్థానికి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో, కడుపులో ఏర్పడే అసౌకర్యాన్ని తగ్గించడంలో కొంతవరకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.జీర్ణ వ్యవస్థ పనితీరుకు..కొన్ని అధ్యయనాల ప్రకారం యూజెనాల్ జీర్ణనాళంలోని మృదుకండరాలను సడలించడంలో సహాయపడుతుంది. దీంతో ఆహారం జీర్ణక్రియ సజావుగా జరిగి, కడుపు ఉబ్బరం లేదా గ్యాస్ వల్ల కలిగే అసౌకర్యం కొంత తగ్గే అవకాశం ఉంటుంది. అందుకే కొందరు లవంగాల నీరు తాగిన తర్వాత కడుపు తేలికగా ఉన్నట్లు అనుభూతి చెందుతారని నిపుణులు వివరిస్తున్నారు. అయితే లవంగాల నీటి గురించి ప్రచారంలో ఉన్న అన్ని ఆరోగ్య వాదనలు శాస్త్రీయంగా నిరూపితమైనవి కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఒక రాత్రిలోనే కాలేయాన్ని శుభ్రపరుస్తుంది, శరీరంలోని వాపులను పూర్తిగా తగ్గిస్తుంది లేదా రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది వంటి వాదనలకు బలమైన ఆధారాలు లేవని వారు స్పష్టం చేస్తున్నారు.అద్భుతంగా భావించొద్దు..అయినప్పటికీ లవంగాలను పూర్తిగా విస్మరించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా లవంగాలను చేర్చుకోవడం వల్ల కొన్ని ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గోరువెచ్చని లవంగాల నీరు తాగడం కొంతమందికి ప్రశాంతతను, సౌకర్యాన్ని కలిగిస్తుంది. అయితే ఏ ఒక్క సహజ పానీయాన్ని అద్భుత ఔషధంగా భావించడం సరైంది కాదని నిపుణులు సూచిస్తున్నారు. మంచి నిద్ర, సమతుల్య ఆహారం, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పని వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతో పాటు లవంగాల నీరు తీసుకుంటేనే మెరుగైన ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.

సహజ చిట్కాలు స్వల్ప అసౌకర్యాలను తగ్గించడంలో కొంతమేరకు ఉపయోగపడతాయని, కానీ అవి సమగ్ర ఆరోగ్య సంరక్షణకు ప్రత్యామ్నాయం కావని నిపుణులు గుర్తుచేస్తున్నారు. అందువల్ల లవంగాల నీటిని ఆరోగ్యకర జీవనశైలిలో ఒక చిన్న భాగంగా మాత్రమే చూడాలని సూచిస్తున్నారు.



## సూర్యతో నెల్సన్ మూవీకి ప్లాన్

నటుడు సూర్య 50వ చిత్రానికి 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారా? అనేది కోలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్‌తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే 'సూర్య 50' కోసం వీరిద్దరూ కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశం ఉందని, దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని టాక్. నెల్సన్ కామెడీ స్టైల్‌కి, సూర్య ఎనర్జీ తోడైతే థియేటర్లలో నవ్వులే నవ్వులని ఫ్యాన్స్ అంచనా. నెల్సన్ ప్రస్తుతం 'జైలర్ 2' ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. నెల్సన్-సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.

# విశ్వంభర విడుదల తేదీపై సందిగ్ధత

### అధికారికంగా ప్రకటించని మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలు గానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్‌కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది.దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్‌లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్‌కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

---------------

## కల్కి సీక్వెల్‌లో ఆలియా భట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

------

## 19న రానున్న మా ఇంటి బంగారం




'మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు దేవా కట్టా, డీకే, రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు డి.సురేశ్‌బాబు, వై రవిశంకర్, స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి సమంత మాట్లాడుతూ.. 'ఈ సినిమాతో కచ్చితంగా ఒకొక్కర్ని ప్రేమతో కొడతా. దీన్ని మేమంతా చాలా ప్రేమతో చేశాం. ఇప్పటి వరకు నటిగా నా కెరీర్ చాలా సాఫీగా సాగిపోయింది. కానీ, నటిగా, నిర్మాతగా ఉండటంలో ఉన్న కష్టమేంటన్నది నాలుగైదు రోజులుగా అర్థమవుతోంది. సమష్టి కృషి వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. ఈ సినిమాలో నేను చాలా సహజంగా నటించానంటే దానికి ప్రధాన కారణం దీంట్లో ఉన్న సంభాషణలే. ఇందులో నేను చీరలో ఫైట్లు చేశాను. చాలా కష్టంగా అనిపించింది. దీంట్లో యాక్షన్ సన్నివేశాలన్నీ అలరిస్తాయి. ఈ సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు. 'నా జీవితంలో ఈ సినిమాకి పడినంత కష్టం ఏ చిత్రానికి పడలేదు. సమష్టి కృషితో దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. సమంత, రాజ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని నమ్ముతున్నా. ఈ నెల 19న మీకు నచ్చిన సామ్‌ని పది రెట్లు గొప్పగా తెరపై చూస్తారు' అన్నారు దర్శకురాలు నందినీ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్మయి, దిగంత్, ఆనంద్, హిమాంక్, శ్రీలక్ష్మి, గవిరెడ్డి, పొనీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

---------------

## 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' పెద్ద హిట్ కావాలి: నిహారిక కొణిదెల



"'బిచ్చగాడు' చిత్రం సాధించిన విజయం కంటే 'వంద దేవుళ్ళు' ఇంకా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఆకాంక్షించారు. విజయ్ ఆంటోని హీరోగా నటించిన 'వంద దేవుళ్ళు' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిహారిక, సినిమాపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ.. "ఈ చిత్రాన్ని నేను ఇప్పటికే చూశాను. అమ్మలోనూ ఒక అమ్మాయి ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శశి అద్భుతంగా చూపించారు. విజయ్ ఆంటోని గారు మంచి నటుడే కాకుండా గొప్ప వ్యక్తి. ఆయనతో మాట్లాడాక గౌరవం మరింత పెరిగింది. అమ్మను ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ సినిమాను తప్పక చూడాలి" అని ప్రశంసించారు.హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. "దర్శకుడు శశి ఈ కథ చెప్పినప్పుడు కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఈ చిత్రంతో ఆయన నాకు మరో కొత్త జీవితాన్ని ఇచ్చారు," అని అన్నారు. దర్శకుడు శశి స్పందిస్తూ, "'బిచ్చగాడు' చిత్రానికి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. అమ్మను దేవతలా చూస్తే అది 'బిచ్చగాడు' అయితే, అమ్మను ఒక సాధారణ మనిషిలా చూస్తే 'వంద దేవుళ్ళు'" అని వివరించారు.ఫాతిమా విజయ్ ఆంటోని సమర్పణలో, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రంలో స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# వారణాసి బిజీలో మహేశ్‌బాబు

### సందీప్ వంగాతో మూవీపై అప్పుడే క్లారిటీ



సూపర్ స్టార్ మహేశ్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన 'స్పిరిట్', 'యానిమల్ పార్క్' ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన కాదు. గతంలో ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేశ్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మహేశ్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందో లేదో చూడాలి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com